ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 08.10.2026 సమయం:18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం ప్రారంభానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

2. ఇండీ కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన ఛలో లోక్‌భవన్ సందర్భంగా పలువురు మంత్రులను పోలీసులు అరెస్టు చేశారు.

3. కాంగ్రెస్, 'ఇండి' కూటమి రాజ్యాంగ సంస్థలపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.వి. సుభాష్ ఆరోపించారు.

4. నైరుతి రుతుపవనాల నిష్క్రమణతో రాష్ట్ర వ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వాతావరణ కేంద్రం తెలిపింది.

---

**తుమ్మల ...వ్యవసాయం**

రాష్ట్రంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం ప్రారంభానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కేంద్ర మార్గదర్శకాలు అందిన వెంటనే లబ్ధిదారుల ఎంపిక చేపడతామని చెప్పారు. 2026-27 సంవత్సరానికి పథకం కోసం 147 కోట్ల 99 లక్షల రూపాయలు కేటాయించినట్లు వెల్లడించారు. ఎస్సీ , ఎస్టీ రైతులకు 60 శాతం , బీసీ, ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీ అందిస్తామని తెలిపారు. సబ్సిడీని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని , రైతులు తమకు నచ్చిన ఎంప్యానెల్ కంపెనీ నుంచి పరికరాలు కొనుగోలు చేసుకునే వెసులుబాటు కల్పిస్తామని చెప్పారు. పథకం కింద 37 రకాల

వ్యవసాయ పరికరాలను అందుబాటులోకి తెచ్చినట్లు మంత్రి తెలిపారు. చిన్న , సన్నకారు రైతులకు ప్రయోజనం కలిగేలా FPOల ఆధ్వర్యంలో కస్టమ్ హైరింగ్ సెంటర్ల ఏర్పాటును పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. రైతుల అభిప్రాయాలను తీసుకుని పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.

ప్రెస్ నోట్

ఇండీ కూటమి ర్యాలీ.. అరెస్టు

సర్ ప్రక్రియలో అవకతవకలకు నిరసనగా ఇండీ కూటమి ఆధ్వర్యంలో చలో లోక్‌భవన్ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో సేవ్ డెమోక్రసీ పేరుతో భారీ నిరసన చేపట్టారు. నెక్లెస్ రోడ్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి లోక్‌భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ , మంత్రులు పొన్నం ప్రభాకర్ , వాకిటి శ్రీహరి , అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీలో భారీ ఎత్తున కాంగ్రెస్ , సీపీఐ శ్రేణులు తరలి వచ్చాయి. నిరసన ప్రదర్శన ప్రారంభమైన కొద్దిసేపటికే పోలీసులు జోక్యం చేసుకొని ర్యాలీని అడ్డుకున్నారు. నిరసనలో పాల్గొన్న మంత్రులు, పలువురు నేతలను అరెస్టు చేసి పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

డెస్క్

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

ప్రజాస్వామ్య వ్యవస్థల అధ్యయనం ద్వారా పార్లమెంటరీ విధానాలపై మరింత అవగాహన పెంపొందించుకోవచ్చని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన విదేశీ అధ్యయన పర్యటనలో భాగంగా గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ తదితరులు స్విట్జర్లాండ్‌లోని బెర్న్ పార్లమెంట్ భవనాన్ని సందర్శించారు. ఈ

సందర్భంగా స్విట్జర్లాండ్ పార్లమెంటరీ వ్యవస్థ , ప్రజాస్వామ్య సంప్రదాయాలు , చట్టాల రూపకల్పన, శాసనసభల పనితీరు, ప్రజాప్రతినిధుల బాధ్యతలపై అధ్యయనం చేశారు.

( ప్రెస్ నోట్)

మంత్రి గడ్డం

మంచిర్యాల జిల్లా మందమర్రి తెలంగాణ మోడల్ స్కూల్‌లో సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించి, వారి ఆరోగ్యం , ఏకాగ్రతను మెరుగుపరచడమే ఈ పథకం లక్ష్యమన్నారు. విద్యార్థులు పట్టుదల , క్రమశిక్షణతో చదివి లక్ష్యాలను సాధించాలని సూచించారు. చెన్నూర్ నియోజకవర్గం సోమన్‌పల్లిలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను త్వరితగతిన పూర్తి చేసి వచ్చే ఏడాది ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు.

( పిటీసీ, మంచిర్యాల)

ఖమ్మం - ఈ నామ్

గిట్టుబాటు ధర కల్పన , క్రయవిక్రయాల్లో పారదర్శకతే ధ్యేయంగా అమలులోకి వచ్చిన జాతీయ మార్కెట్ విధానం (ఈ-నామ్) ఖమ్మం మార్కెట్లో సత్ఫలితాలిస్తున్నది. ఈ మార్కెట్ విధానంపై రైతులకు అవగాహన పెరిగి , అపోహలు తొలగాయి. దేశంలోని అన్ని మార్కెట్ల లావాదేవీలు ఖరీదుదారులకు, కమీషన్ ఏజెంట్లకు, అన్నదాతలకు అందుబాటులో ఉండడంతో అందరూ మొగ్గుచూపుతున్నారు. ఇప్పటికే రెండు లక్షల మంది రైతులకు దీని ద్వారా

సేవలందించి ఖమ్మం వ్యవసాయ మార్కెట్ రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా ఖమ్మం మార్కెట్ ఉన్నత శ్రేణి అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆకాశవాణితో మాట్లాడుతూ....

సౌండ్ బైట్ - పి.ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఖమ్మం మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి

( పిటీసీ, ఖమ్మం)

ఎన్.వి. సుభాష్......బీజేపీ

ఎన్నికల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్, 'ఇండి' కూటమి రాజ్యాంగ సంస్థలపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.వి. సుభాష్ ఆరోపించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ... ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల సవరణను తప్పుపట్టడం సరికాదన్నారు. ఏఎస్డీ నిబంధనల ప్రకారమే మృతులు , డూప్లికేట్, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లను తొలగిస్తున్నారని తెలిపారు.

ప్రెస్ నోట్

వనపర్తి - కలెక్టర్

వనపర్తి జిల్లాను టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. కలెక్టరేట్ లో జరిగిన కార్యక్రమంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా టీబీ రహిత గ్రామపంచాయతీలుగా ఎంపికైన 57 గ్రామాలకు జిల్లా కలెక్టర్ ధ్రువపత్రాల అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...

సౌండ్ బైట్ : ఆదర్శ్ సురభి,వనపర్తి జిల్లా కలెక్టర్

(పిటీసీ, వనపర్తి)

భువనగిరి – సీఎస్ ఐఆర్

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మాయిపల్లిలోని CSIR - CCMB ANEX 3 కేంద్రం భవిష్యత్తులో శాస్త్రీయ, పరిశోధనా కార్యకలాపాల విస్తరణకు కీలక కేంద్రంగా నిలుస్తుందని CSIR - CCMB సంచాలకులు డాక్టర్ వినయ్ కె. నందికూరి అన్నారు. బొమ్మాయిపల్లిలోని కేంద్రంలో శాస్త్రవేత్తల సమావేశంతో పాటు రైతులకు విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక దిగుబడినిచ్చే, వాతావరణ మార్పులను తట్టుకునే పంట రకాలపై రైతులకు శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు.

( పిటీసీ, యాదాద్రి)

టీబీ ముక్తి భారత్

కరీంనగర్ జిల్లాను టీబి ముక్త్ భారత్ జిల్లాగా మార్చడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కరీంనగర్ నగర డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు తెలిపారు. జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఆయన మా ఆకాశవాణి ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడుతూ...

యాదగిరి సునీల్ రావు.......... బైట్ డిప్యూటీ మేయర్

పీటీసీ, కరీంనగర్

వాతావరణం

తెలంగాణలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. సాధారణం కన్నా 3- 5 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి. ఉక్కపోతతో ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. ఆదిలాబాద్‌లో 37, భద్రాచలం, మహబూబ్‌నగర్‌లో 36.2 డిగ్రీలు, హైదరాబాద్‌లో 35 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణశాఖ వెల్లడించింది. మరోవైపు రాష్ట్రం నుంచి నైరుతి రుతుపవనాల నిష్క్రమణ ప్రారంభమైంది. ఈరోజు ఉత్తర , మధ్య తెలంగాణ నుంచి రుతుపవనాలు వెళ్లిపోతుండగా, రేపటికల్లా రాష్ట్రం నుంచి పూర్తిస్థాయిలో నిష్క్రమిస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.

(డెస్క్)

మహబూబ్ నగర్

రైతుల సమస్యల పరిష్కారానికి వ్యవసాయ , ఉద్యాన, పశుసంవర్ధక, పట్టుపరిశ్రమ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలని రైతు , వ్యవసాయ సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండ రెడ్డి సూచించారు. మహబూబ్‌నగర్‌లో జరిగిన కిసాన్ మేళాలో ఆయన ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి పాల్గొన్నారు.

( పిటీసీ, మహబూబ్ నగర్)

నిర్మల్ – మీడియా

మీడియా రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా జర్నలిస్టులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. నిర్మల్ లో రెండు రోజుల జర్నలిస్టుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ... ప్రింట్,

ఎలక్ట్రానిక్, డిజిటల్, సోషల్ మీడియా రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు.

( పీటీసీ, నిర్మల్)

రక్షా ఎక్స్ పో ... సీఎస్

తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ –2026లో భాగంగా హైదరాబాద్‌లో డిసెంబర్ 7 నుంచి మూడు రోజుల పాటు రక్షా ఎక్స్ పో నిర్వహించనున్నారు. డిసెంబర్ 9న ప్రత్యేక ఎయిర్ షో కూడా నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై సచివాలయంలో అధికారులతో సమీక్షించారు.

( ప్రెస్ నోట్ )

BSNL...

బీఎస్ఎన్ఎల్ 164వ విడత ఫ్యాన్సీ మొబైల్ నంబర్ల ఈ-వేలాన్ని ఈ నెల 8వ తేదీ నుంచి 16వ తేదీ వరకు నిర్వహిస్తోంది. ఆసక్తి ఉన్న వినియోగదారులు eauction.bsnl.co.in వెబ్‌సైట్‌లో ఉచితంగా నమోదు చేసుకుని వేలంలో పాల్గొనవచ్చు. తమకు నచ్చిన ప్రీమియం మొబైల్ నంబర్ల లభ్యత , వేలం విధానం వివరాలను వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చని బీఎస్ఎన్ఎల్ తెలిపింది.

( PRESS NOTE)

హరీశ్ రావు సింగరేణి

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి లాభాలు , బొగ్గు ఉత్పత్తి తగ్గాయని BRSLP డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ఆరోపించారు. సింగరేణి ప్రాంత ప్రజాప్రతినిధులతో సమావేశం అనంతరం ఆయన హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడారు.

( ప్రెస్ నోట్)

ఆసీఫాబాద్ కలెక్టర్

భూముల రీ -సర్వేను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా , పారదర్శకంగా చేపట్టాలని ఆసీఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో రెవెన్యూ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.

( పిటీసీ, ఆసీఫాబాద్)